www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నపత్రం - తెలుగు - 2013 - 14

సమయం : $2^{1/2}$ గ॥

విద్యార్థి పేరు : ......................

తరగతి : 7వ తరగతి

క్రమ సంఖ్య : ......................

మార్కులు : 90

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

---

**I.** చదవడం - రాయండం: (20 మార్కులు)

(అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **2 X 10= 20**

"మహారాజా! నీ రాజ్యంలో ఎక్కడా ఆకలిదప్పికలు లేకుండా చూడు. సత్రాలు, చావడులు కట్టించు. చెరువులు తవ్వించు. అడిగిన వాళ్ళకు లేదనకుండా అన్నం పెట్టు. ఏ దానమైనా అన్నదానంతో సరికాదని గుర్తించు. ఎవరి శక్తికి తగినట్లుగా వాళ్ళు అన్నదానం చేసేలా నీ ప్రజల్ని ప్రోత్సహించు. ఆకలిగొన్నవారికి కడుపారాఅన్నం పెట్టి, వాళ్ళు తృప్తిగా తింటూంటే అది చూసి మురిసిపోవడం గొప్ప అదృష్టం, గొప్ప అనుభవం. రాజుల సొమ్ము బీదసాదలకు, బడుగు జీవులకు, అన్నార్తులకు, అనాధలకు, అవిటి వారికి ఆదరువు కావాలి. అక్కరకు రావాలి. అదే ముక్తికి మార్గం" అని వశిష్ఠుడు, శ్వేతరాజుకు చెప్పాడు.

ప్రశ్నలు:

1. పేరాలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు?
2. రాజులు చేయాల్సిన పని ఏమిటి?
3. వశిష్ఠుడు ముక్తికి మార్గం ఏదని చెప్పాడు?
4. అన్నదానంతో పాటు ఇంకా ఏఏ ధానాలు చేయవచ్చు?
5. పైపేరాకు తగిన శీర్షికను సూచించండి?

www.apteachers.in

www.apteachers.in

**(ఆ) కింది పేరాను చదివి, ఏవైన ఐదు ప్రశ్నలు తయారు చేయండి. 5 X 1= 5**

చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, నృత్యం, కవిత్వం వంటివి లలిత కళలు. ఇవి మనిషికి మానసిక ఆనందాన్ని కలిగిస్తాయి. భావం మనస్సుకు హత్తుకొనే విధంగా బొమ్మను గీయడం చిత్రలేఖనం. వీనుల విందుగా ఉండే గానకళ సంగీతం. మనలను కదలకుండా అనేక భావాలను మనస్సుకు అందించే కళ శిల్పకళ. రాగ, తాళ, లయలకు తగిన విధంగా అభినయం చేయడం నృత్యకళ. ఒక భావాన్ని సూటిగా చెప్పకుండా మాటల వెనుక మరుగు పరచి మనుసుకు ఉల్లాసం కలిగించే విధంగా పదాలను కూర్చి చెప్పేదే కవిత్వం.

**(ఇ) కింది పద్యాన్ని చదివి, భావాన్ని సొంతమాటల్లో రాయండి. 5 X 1= 5**

పత్రికొకటియున్న పదివేల సైన్యము
పత్రికొక్కటున్న మిత్రకోటి
ప్రజకు రక్షలేదు పత్రిక లేకున్న
వాస్తవమ్ము నార్లవారి మాట.

## II. స్వీయరచన: (30 మార్కులు)

**(అ)కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానం రాయండి.**

**2X10= 20**

1. సక్తుప్రస్థుడు తన ఇంటికి వచ్చిన అతిథికి ఎలాంటి మర్యాదలు చేసాడో మీ సొంత మాటల్లో రాయండి.
2. మీ ఊరి పకృతి అందాలను వివరిస్తూ వ్యాసం రాయండి.
3. మన రాష్ట్రంలోని శిల్పకళాసంపదను గురించి రాయండి.

**(ఆ)కింది లఘుప్రశ్నలలో ఏవైనా ఐదింటికి సమాధానం రాయండి. 5 X 2= 10**

1. మనదేశపు గొప్పతనం ఏమిటి?
2. ఎంతటి అజ్ఞాని అయినా చదువుకొంటే వివేకి అవుతాడని మీరు ఎలా చెప్పగలరు?
3. 'శిల్పి' పాఠ్యభాగ రచయిత అయిన 'గుఱ్ఱంజాషువ' గారి గురించి రాయండి?

www.apteachers.in

www.apteachers.in

4. ఉత్తరం రాసేటప్పుడు దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలు ఏవి?
5. ఏదైనా ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అక్కడి భాషను నేర్చుకోవడం అవసరమా? ఎందువల్ల?
6. నీకు నచ్చిన పద్యాన్ని రాసి అది ఎందుకు నచ్చిందో రాయండి.

## III. సృజనాత్మకత : (20 మార్కులు)

**(అ) కింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి సమాధానం రాయండి. 2X10= 20**

1. 'అతిథి దేవోభవ' అనే శీర్షికతో కథ రాయండి.
2. 'మేలిమి ముత్యాలు' పాఠంలోని పద్యాలు ఆధారంగా మంచి సూక్తులను రాయండి.
3. జవహర్ లాల్ నెహ్రూ పిల్లలకు ఉత్తరం రాశారు కదా! మీరే నెహ్రూగారి స్థానంలో ఉంటే పిల్లలకు ఏమని ఉత్తరం రాస్తారో రాయండి.

## IV. పదజాలం / వ్యాకరణాంశాలు: (20 మార్కులు)

1. కింది వానికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

(అ) కింది పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంతవాక్యాలు రాయండి. 2 X1= 2

1. పుత్తడి =
2. ఆకాంక్ష =

(ఆ) కింది ప్రకృతి పదాలను, వికృతి పదాలతో జతపరచండి. 2 X1= 2

1. హృదయం ( ) అ) గారవ
2. గౌరవం ( ) ఆ) బూమి
ఇ) ఎద

(ఇ) కింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చి రాయండి. 2 X1= 2

1. మంచి వారితోనే స్నేహం చేయ్యాలి.
2. చెడు పనుల వలన అపకీర్తి వస్తుంది.

**(ఈ) కింది వాక్యాలలో గీతగీసిన పదానికి సమానమైన పర్యాయ పదాలు రాయండి.**
2 X1= 2

1. <u>దేవాలయం</u> లో అందమైన శిల్పాలుంటాయి.
2. <u>సర్వేంద్రియాణాం</u> నయనం ప్రధానం.

www.apteachers.in

www.apteachers.in

**(ఊ) కింది ఆధారాలతో ఖాళీలు పూరించండి.** 2 X1= 2

1. కాలి నడకన చేసే యాత్ర ☐ ☐ యాత్ర
2. పుణ్య క్షేత్రాలకోసం చేసే యాత్ర ☐ ☐ యాత్ర

2. **కింది వానికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి. (10 మార్కులు)**

(అ) కింది పదాలను విడదీసి రాయండి. 2 X1= 2

1. సోమనాద్రి =
2. వచ్చి తిరపప్పుడు =

**(ఆ) కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసముల పేర్లు రాయండి.**

**2 X1= 2**

1. రామలక్ష్మణులు =
2. నాలుగు వేదాలు =

**(ఇ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు, ఏ భాషాభాగాలో రాయండి. 2 X1= 2**

1. <u>పార్వతి</u> చదివిన అంశానికి అందరూ చప్పట్లు కొట్టారు.
2. తోటలో <u>అందమైన</u> పువ్వులు ఉన్నాయి.

**(ఈ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు ఏవిభక్తులో రాయండి. 2 X1= 2**

1. బాధ <u>వలన</u> దుఃఖం వస్తుంది.
2. జాతీయ జెండా గాలి<u>కి</u> రెపరెప లాడుతుంది.

**(ఉ) కింది వాక్యాలను ఒకే వాక్యంగా మార్చి రాయండి. 2 X1= 2**

1. ధర్మరాజు యాగం చేశాడు.
   ధర్మరాజు దానధర్మాలు చేశాడు.

2. నెహ్రూగారు జపాన్ పిల్లలకు ఉత్తరం రాశారు.
   నెహ్రూగారు జపాన్ పిల్లలకు ఏనుగును బహుమతిగా పంపారు.

www.apteachers.in